# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

మంగళవారం | 27 ఆగస్టు 2024 | పేజీలు 8




- దేవకీ-వసుదేవులకు ఎనిమిదవ సంతానంగా జన్మించిన శ్రీకృష్ణుడు..
- తన చెల్లెలు దేవకి కడుపున పుట్టిన బిడ్డ వల్ల తనకు ప్రాణహాని ఉంటుందని తెలిసిన కంసుడు.. చముందు జాగ్రత్తగా తన చెల్లెలు దేవకిని చెరసాలలో బంధించగా, శ్రీకృష్ణుడు జన్మించింది చెరసాలలోనే..

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

## చిన్నికృష్ణుని వేషాదారణతో అలరించిన చిన్నారులు..



మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 26:

చేతవెన్న ముద్ద చెంగల్వపూదండ బంగారు మొలతాడు పట్టుదట్టి.. సందె తావీదులు సిరిముువ్వ గజ్జెలు చిన్ని కృష్ణ నిన్ను చేరికొలుతు ఈ పద్యాన్ని ప్రతి ఒక్కరూ చదివే ఉంటారు.. తెలంగాణ వ్యాప్తంగా శ్రీ కృష్ణా జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ప్రతి ఇంటా చిన్ని కృష్ణులు యశోద అమ్మల అలంకరించి ఇంటింటా వేడుకలు వైభవంగా జరుపుకున్నారు..చిన్ని కృష్ణుడు నడుచు కుంటూ తమ ఇళ్ళలోకి వస్తున్నట్లు..! సాక్షాత్తూ ఆ వాసుదేవుడే ఇంటిలోకి ప్రవేశించినట్లు పాద ముద్రలను ముద్రించి కొలుస్తారు.. ప్రత్యేక పూజలో భాగంగా, ఆ కృష్ణ పరమాత్మునికి ఇష్టమైన వెన్న ముద్దలు నైవేద్యంగా సమర్పించారు.. తమ ఇళ్ళలో ఉండే చిన్నారులను శ్రీ కృష్ణునివలె అలంకరించి బుడిబుడి నడకలతో నడిపిస్తూ ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు..

-మిగతా 2లో

# చార్జర్ కోసమే.. చంపేశాడు..



- ప్రెస్‌మీట్‌లో మేడ్చల్ డీసీపి కోటిరెడ్డి..
- 48 గంటల్లో నిందితుడి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు..
- సీసీటీవి పుటేజ్ ఆధారంగా నిందితుడు రావుల కమల్ కుమార్‌గా గుర్తింపు..

-3 లో

- దుండిగల్ పియస్ పరిధి దుండిగల్ తాండా-2 లో శుక్రవారం గిరిజన మహిళ హత్య..
- తండా-2లో పాలు, కల్లు మద్యం విక్రయిస్తూ బెల్ట్ షాపు నిర్వహిస్తున్న మృతురాలు శాంత (50)..
- సెల్‌ఫోన్ చార్జర్ కోసం ఇరువురి నడుమ గొడవ.. అసభ్య పదజాలంతో దూషించిన శాంత..
- కోపంతో గిరిజన మహిళను కొట్టి తోసివేయగా కిందపడి తలకు బలమైన గాయం..
- గాయంతో అరుస్తుండగా నిందితుడు కమల్ కుమార్ నోరు మూయడంతో ఊపిరాడక శాంత మృతి..
- నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారించి, సోమవారం రిమాండ్‌కు తరలింపు..

# బైరాన్‌పల్లి నెత్తుటి గాథకు.. 76 ఏళ్లు..

- రజాకార్లపై తిరుగుబాటు అదో వీరోచిత పోరాటం..
- 1948 ఆగస్టు 27న బ్కైరాన్‌పల్లిలో నరమేధం..
- సాయుధ పోరులో 118 మంది వీర మరణం..
- చరిత్ర పుటల్లో స్థానం దొరకని రక్తాక్షరం..
- వరి కోసిన చేతులు కొడవళ్లు పట్టాయి.. బువ్వొండిన చేతులే తుపాకీలు పట్టాయి..

-4 లో



- దొరల దాష్టీకం.. రజాకార్ల రాక్షసత్వం.. గడీల పాలనకు ఎదురు తిరిగి ప్రజలే తరిమికొట్టారు..
- నిజాం రజాకార్ల అకృత్యాలకు ఎంతో మంది మహిళలు మాన ప్రాణాలను కోల్పోయారు..

# చార్జర్ కోసమే.. చంపేశాడు..

**ప్రెస్‌మీట్‌లో మేడ్చల్ డీసీపి కోటిరెడ్డి..**
**48 గంటల్లో నిందితుడి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు..**
**సీసీటీవి పుటేజ్ ఆధారంగా నిందితుడు రావుల కమల్ కుమార్‌గా గుర్తింపు..**

- దుండిగల్ పియస్ పరిధి దుండిగల్ తాండా-2 లో శుక్రవారం గిరిజన మహిళ హత్య..
- తండా-2లో పాలు, కల్లు మద్యం విక్రయిస్తూ బెల్ట్ షాపు నిర్వహిస్తున్న మృతురాలు శాంత (50)..
- సెల్‌ఫోన్ చార్జర్ కోసం ఇరువురి నడుమ గొడవ.. అసభ్య పదజాలంతో దూషించిన శాంత..
- కోపంతో గిరిజన మహిళను కొట్టి తోసివేయగా కిందపడి తలకు బలమైన గాయం..
- గాయంతో అరుస్తుండగా నిందితుడు కమల్ కుమార్ నోరు మూయడంతో ఊపిరాడక శాంత మృతి..
- నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారించి, సోమవారం రిమాండ్‌కు తరలింపు..


పెన్ పవర్
24 శనివారం, ఆగస్టు 2024 | పెన్ పవర్ | తెలంగాణ రౌండప్ TELANGANA ROUNDUP | 3

గిరిజన మహిళ.. దారుణ హత్య..

బలమైన ఆయుదంతో తలపై కొట్టడంతో మృతిచెందినట్లు భావిస్తున్న పోలీసులు..
దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధి.. తాండా-2లో ఘటన..

సంఘటనా స్థలాన్ని సందర్శించిన డీసీపీ...

epaperpenpower.in
24 Aug 2024 - Page 3


పత్రికా సమావేశంలో మేడ్చల్ డీసీపి కోటిరెడ్డి, దుండిగల్ పోలీసులు..

**దుండిగల్, పెన్ పవర్, ఆగస్టు 26:** సెల్‌ఫోన్ చార్జర్ కోసం గిరిజన మహిళను చంపేసిన ఘటన దుండిగల్ పియస్ పరిదిలో చోటుచేసుకుంది.. దుండిగల్ పియస్ పరిధిలో గత శుక్రవారం గిరిజన మహిళ హత్యకేసును పోలీసులు 48 గంటల్లో ఛేదించారు.. డాగ్ స్క్వాడ్ మృతురాలి బంధువు చుట్టూ తిరిగి అనుమాస్పదంగా ఉన్నప్పటికీ.. లోతుగా దర్యాప్తు నిర్వహించగా అసలు నిందితున్ని పోలీసులు గుర్తించి అరెస్ట్ చేసి విచారించారు..

మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి పత్రికా సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం.. దుండిగల్ పియస్ పరిది దుండిగల్ తండా 2 లో పాలు, కల్లు మద్యం విక్రయిస్తూ బెల్ట్ షాపు నిర్వహిస్తున్న శాంత (50) శుక్రవారం ఉదయం తన దుకాణం ప్రక్కన విగతజీవిగా పడిఉండడం గమనించిన స్థానికులు ఇచ్చిన సమాచారంతో..! డీసీపి, ఏసిపీ, సంఘటనా స్థలాన్ని పరిశీలించి, హత్య చేసినట్లు గుర్తించారు.. పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేసి 48 గంటల్లోనే కేసును ఛేదించారు.. సీసీటీవి పుటేజ్ ఆధారంగా నిందితుడు రావుల కమల్ కుమార్‌గా(37) గుర్తించి విచారణ చేపట్టారు..

నిందితుడు తాండ-2 సమీపంలోని "అల్ట్రాక్లీన్ సర్వీసెస్ కంపెనీలో" మెయింటెనెన్స్ సూపర్ వైజర్‌గా పనిచేస్తున్నట్లు విచారణలో తేలిందని డీసీపి కోటిరెడ్డి ప్రెస్‌మీట్‌లో తెలిపారు.. గాగిల్లాపూర్ ఎక్స్ రోడ్డువద్ద నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.. నిందితుడు కమల్ కుమార్ మృతురాలితో మొబైల్ చార్జర్ కోసం గొడవపడ్డాడని.. మృతురాలు శాంత అసభ్య పదజాలంతో దుర్భాషలాడడంతో నిందితుడు కొట్టి వెనక్కి తోయడంతో కిందపడి తనవెనక భాగంలో బలమైన గాయంతో ఆమె అరుస్తుండటంతో భయంతో ఆమె నోరు ముక్కు మూసివేశసాడని,శాంత ఊపిరి ఆడక మరణించిందని అంగీకరించడంతో నిందితుడిని రిమాండుకు తరలిస్తున్నట్లు మేడ్చల్ డి.సి.పి కోటిరెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు..ఈ సమావేశంలో ఏసీపీ శ్రీనివాస రెడ్డి, సిఐ పి.సతీష్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ఎస్. సతీష్, ఎస్ఐ ఎస్.శంకర్‌లను డిసిసి కోటిరెడ్డి అభినందించారు..

# సెరినిటీ పాఠశాలలో.. ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు..




- అధికారం, సంపద, సుఖం శాశ్వతం కాదని చెప్పిన శ్రీకృష్ణ భగవానుడు
- ఎంపీ ఈటల రాజేందర్





**మేడ్చల్ జిల్లా బ్యూరో పెన్ పవర్ ఆగస్టు 26 :**నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సెరినిటి పాఠశాల లో "శ్రీకృష్ణ జన్మాష్టమి" వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్. మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి,పాఠశాల కరెస్పాండెంట్ నోముల జంగిరెడ్డి పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశమంతట శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జరుపుకుంటున్నారు. గీత సారాంశాన్ని మానవాళికి అందించిన మహనీయుడు శ్రీకృష్ణుడు. మానవ సంబంధాలు ఎలా ఉండాలి, రాజ్యము ఎట్లుండాలి, ప్రజలు ఎలా ఉండాలి, రాజు ఎలా ఉండాలి, మనిషి అనే వాడు తనకున్న పరిధి ఏంటి అని విడమర్చి చెప్పిన మహనీయుడు శ్రీ కృష్ణ భగవానుడు.

మనిషి జీవితం చాలా చిన్నది. అన్ని జీవితాల కంటే, అన్ని జీవాల కంటే పరమ పవిత్రమైన జీవితం మానవ జీవితం. మనిషి మాత్రమే తనకు ఉన్న జ్ఞానాన్ని ఇతరులకు చెప్పగలిగే జీవి. ఇంత చిన్న జీవితం ఉండే మనిషి ఎందుకో సంపద కోసం, పదవి కోసం, ఆధిపత్యం కోసం ఆరాటపడతాడు.

ఆధిపత్యం కోసం ఆరాటపడుతున్నప్పుడు శ్రీకృష్ణుడు చెప్పిన మాట ఏంటంటే... మనం నిమిత్తమాత్రులం మాత్రమే, ఈరోజు నువ్వు అనుభవిస్తున్న పదవి నిన్న వేరేవాళ్లు అనుభవించారు, రేపు వేరే వాళ్ళు అనుభవిస్తారు. ఇవాళ నువ్వు అనుభవిస్తున్న ఈ సుఖం, నీ దగ్గర ఉండే సంపద.. నిన్న వేరే వాళ్ళ దగ్గర ఉండే, ఇవాళ మీ దగ్గరకు వచ్చింది, రేపు ఇంకొకడి దగ్గరకు పోతది.అధికారం, సంపద, సుఖం శాశ్వతం కాదని



చెప్పిన మహనీయుడు శ్రీకృష్ణ భగవానుడు. ఆ మహనీయుడు జయంతి ఉత్సవాలు జరుపుకునే సందర్భంలో ఆ మహనీయుడు మనకు అందించిన సందేశాన్ని మనమందరం ఆచరించడమే కాకుండా భావితరాల వారికి అందించాలని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాగారం అధ్యక్షుడు వేణు, కాంగ్రెస్ నాగారం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ముప్పు, కౌన్సిలర్ లక్ష్మీ వేణుగోపాల్, బాలగోకులం అధ్యక్షుడు రఘనందన్ మీనన్. ఆర్గనైజింగ్ సెక్రటరీ సజీవ్, పాఠశాల ముఖ్యకార్యదర్శి నోముల వసంత ,తల్లిదండ్రులు ఉపాద్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

